ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.02.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో ప్రగతి వేగంగా సాధించాలంటే కేవలం విధానాల రూపకల్పన మాత్రమే కాక, సమర్థవంతమైన అమలు పై కూడా దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. ఉగ్రవాదం మానవ హక్కులపై అత్యంత ఘోరమైన ఉల్లంఘనలలో ఒకటని, దానికి ఎలాంటి న్యాయసమ్మత కారణం ఉండదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.
3. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను ఢిల్లీ కోర్టు ఈరోజు నిర్దోషులుగా ప్రకటించింది.
4. స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అమరత్వ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలు ఆయనకు నివాళి అర్పిస్తున్నారు.

**PM-WEBINAR:**

దేశంలో ప్రగతి వేగంగా సాధించాలంటే కేవలం విధానాల రూపకల్పన మాత్రమే కాక, సమర్థవంతమైన అమలు పై కూడా దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. దేశం సంస్కరణల ఎక్స్ ప్రెస్‌పై దూసుకుపోతోందని, ప్రభుత్వం ప్రక్రియలను సరళీకరించడం, వాణిజ్యంలో వెసులుబాటు పెంచడం, సాంకేతిక ఆధారిత పరిపాలనను విస్తరించడం ద్వారా పురోగమిస్తున్నదని తెలిపారు. ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా "వికసిత భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు ఆర్థిక వ్యవస్థ" అనే అంశంపై నిర్వహించిన పోస్ట్ బడ్జెట్ వెబినార్‌లో ప్రసంగిస్తూ, సంస్కరణలను ప్రకటనల ఆధారంగా కాకుండా క్షేత్ర స్థాయిలో వాటి ప్రభావం ఆధారంగా అంచనా వేయాలని మోదీ అన్నారు. పారదర్శకత, వేగం జవాబుదారీతనాన్ని పెంచడానికి కృత్రిమ మేధస్సు (AI), block చైన్ డేటా విశ్లేషణ విస్తృత వినియోగం అవసరమని ఆయన సూచించారు. గత దశాబ్దంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున దృష్టి పెట్టిందని, హైవేలు, రైల్వేలు, నౌకాశ్రయాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు విద్యుత్ వ్యవస్థల వంటి వ్యవస్థలను సిద్ధం చేయడం ద్వారానే భారత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఇవి రాబోయే అనేక దశాబ్దాల పాటు ఉత్పాదకతను

పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. అందుకే పబ్లిక్ క్యాపిటల్ ఎక్స్ పెండిచర్‌ను నిరంతరం పెంచుతున్నామని తెలిపారు. 11 సంవత్సరాల క్రితం బడ్జెట్‌లో కేవలం రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించగా, తాజా కేంద్ర బడ్జెట్‌లో అది 12 లక్షల కోట్ల రూపాయలను దాటిందని ఆయన హైలైట్ చేశారు. బడ్జెట్‌ను తరచూ విభిన్న ప్రమాణాలపై అంచనా వేస్తారని ప్రధాని పేర్కొన్నారు. ఈ వెబినార్ కేవలం ఆలోచనలు పంచుకునే వేదికగా పరిమితం కాకుండా, మేధోమథన కార్యక్రమంగా మారాలని మోదీ పేర్కొన్నారు.

NSD

**JAISHANKAR COUNCIL:**

ఉగ్రవాదం మానవ హక్కులపై అత్యంత ఘోరమైన ఉల్లంఘనలలో ఒకటని, ముఖ్యంగా నిరపరాధుల ప్రాణాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు దానికి ఎలాంటి న్యాయసమ్మత కారణం ఉండదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. మొన్న జెనీవాలోని మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఘర్షణలు, అనిశ్చితితో నిండిన ప్రపంచంలో భారత్ ఉమ్మడి ప్రయోజనాల వేదికలను కనుగొని వాటిని విస్తరించేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. యునైటెడ్ నేషన్స్, మానవ హక్కుల మండలి తమ మానవ హక్కుల కట్టుబాట్లను పూర్తిగా నెరవేర్చాలంటే ఉగ్రవాద చర్యలపై జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరించాలని మంత్రి పేర్కొన్నారు. భారత్ అక్టోబర్‌లో మానవ హక్కుల మండలికి ఏడవసారి ఎన్నికైంది. జనరల్ అసెంబ్లీ లో జరిగిన ఎన్నికలూ 188 ఓట్లలో 177 ఓట్లు సాధించి భారత్ ఘన విజయాన్ని నమోదు చేసుకుంది.

NSD

## CANADA PM INDIA VISIT:

కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఈరోజు నుంచి మార్చి 2వ తేదీ వరకు మన దేశంలో అధికార పర్యటన జరుపుతారు. భారతదేశంలో మార్క్ కార్నీ జరుపుతున్న తొలి అధికారిక పర్యటన. కాగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ప్రధానమంత్రి కార్నీ ఈరోజు ముంబైకు చేరుకుంటారని, వచ్చే రెండు రోజుల పాటు ఆయన వేర్వేరు వాణిజ్య సమావేశాల్లో పాల్గొని, భారతీయ - కెనడియన్ సీఈఓలు, పరిశ్రమ ఆర్థిక నిపుణులు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు అలాగే భారతదేశంలో ఉన్న కెనడియన్ పెన్షన్ నిధుల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలియచేసింది. మార్చి 1న ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. తదుపరి రోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి హైదరాబాద్

హౌస్‌లో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ఇరు నాయకులు ఇండియా-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు.

NSD

**PREZ – JAISALMER:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజస్థాన్‌లోని జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో స్వదేశీగా అభివృద్ధి చేసిన లైట్ కాంబాట్ హెలికాప్టర్ 'ప్రచండ్'లో ప్రయాణించారు. విమాన ప్రయాణానికి ముందు భారత వైమానిక దళ అధికారులు హెలికాప్టర్ కార్యాచరణ సామర్థ్యాల గురించి రాష్ట్రపతికి వివరణ ఇచ్చారు. అనుభవజ్ఞులైన వైమానిక దళ పైలట్లు ఈ sortie నిర్వహించారు. అధిక ఎత్తులో ఆపరేషన్ల కోసం రూపొందించిన ఈ లైట్ కాంబాట్ హెలికాప్టర్ 'ప్రచండ్' భారత వైమానిక దళ యుద్ధ సామర్థ్యాలను గణనీయంగా పెంచింది. పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించే వాయు శక్తి ప్రదర్శనలో భారత వాయుసేనకు చెందిన వివిధ విమానాలు తమ సామర్థ్యాలను ప్రదర్శిస్తాయి. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా హాజరవుతారు.

NSD

**COURT KEJRIWAL:**

ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను ఢిల్లీ కోర్టు ఈరోజు నిర్దోషులుగా ప్రకటించింది. సీబీఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కోర్టు స్వీకరించడానికి నిరాకరించింది. ప్రత్యేక న్యాయమూర్తి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, చార్జ్‌షీట్‌లో ఆధారాలతో మద్దతు లేని అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో మరో 21 మందిని కూడా కోర్టు విడుదల చేసింది. అప్పటి ఆప్ ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన అమలులో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది.

NSD

**PM TRIBUTE - CHANDRASHEKHAR AZAD:**

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అమరత్వ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమంలో చేసిన పోస్టులో, అన్యాయానికి ఎదురు నిలబడే సంకల్పమే నిజమైన వీరత్వమని చంద్రశేఖర్ ఆజాద్ జీవితం మనకు బోధిస్తుందని తెలిపారు. దేశాన్ని బానిసత్వపు సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి ఆయన అన్నిటినీ త్యాగం చేశారని, ఆయన అత్యున్నత త్యాగం ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. దేశభక్తుని త్యాగ గాథ ప్రతి తరం ప్రజలను స్ఫూర్తి పరుస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్

షా కూడా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన ధైర్యవంతమైన పోరాటం సాగించి చివరి శ్వాస వరకు "వందే మాతరం" నినాదం కొనసాగించారని పేర్కొన్నారు. కాకోరి ట్రైన్ చర్య నుండి హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపన వరకు ఆయన జీవితం ప్రతి క్షణం దేశ స్వాతంత్ర్యానికి అంకితం అయిందని తెలిపారు. ఆజాద్ త్యాగ గాథ ప్రతి భారతీయునిలో దేశభక్తి భావాన్ని నింపుతుందని, విప్లవకారుడైన అజేయ యోధుడికి తన నివాళులు అర్పిస్తున్నానని హోంమంత్రి పేర్కొన్నారు.

**SHAH TRIBUTE - NANAJI DESHMUKH:**

నానాజీ దేశ్ముఖ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు కూడా అమిత్ షా నివాళులు అర్పించారు. భారత రత్న నానాజీ దేశ్ముఖ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, జనసంఘ్ భారతీయ జనతా పార్టీ ద్వారా పనిచేసి జాతీయ సేవ సామాజిక సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. గ్రామోదయాన్ని జీవిత లక్ష్యంగా చేసుకొని భారతీయ విలువల ఆధారిత విద్యను ప్రోత్సహించడంలో జీవితాంతం మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు.

NSD

**PAKISTAN-AFGHAN WAR:**

పాకిస్థాన్ తో తమ సరిహద్దు దాడిలో పలువురు పాకిస్తాన్ సైనికులను హతమార్చి, పట్టుకున్నట్లు తాలిబాన్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పాకిస్తాన్ అఫ్గానిస్తాన్‌పై బహిరంగ యుద్ధాన్ని ప్రకటించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్, పాకిస్తాన్ సహనం పరిమితికి చేరుకుందని, ఇప్పుడు పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య బహిరంగ యుద్ధమని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య తాజా ఘర్షణల అనంతరం పాకిస్తాన్ కాబూల్, కందహార్  పక్తియా వంటి అఫ్గాన్ నగరాలపై వైమానిక దాడులు జరిపింది.

NSD

**ICC T20 WORLD CUP:**

ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్‌లో భారత్ జింబాబ్వేపై 72 పరుగుల తేడాతో విజయం సాధించింది. చెన్నైలోని ఎం.ఏ.చిదంబరం స్టేడియంలో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ నిర్ణయించిన 257 పరుగుల లక్ష్యాన్ని ఛేధించేందుకు ప్రయత్నించిన జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేసింది.. తదుపరి మ్యాచ్‌లో భారత్, వెస్టిండీస్‌తో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో తలపడనుంది.

**BISHAL DP-I 27.02.2026**

**DAY. PM-WEBINAR**

Prime Minister Narendra Modi has said that the country is riding on the Reform Express with Government simplifying processes, improved Ease of Doing Business and expanding Technology-Led Governance. He emphasized that the focus must not be limited to policy intent only but also on delivery excellence to maintian this momentum. Addressing a Post Budget Webinar on "Technology, Reforms and Finance for Viksit Bharat" today through video conferencing, Mr Modi said, reforms should be evaluated not by announcements but by their impact on the ground. He emphasized to increase transparency, speed and accountability through the extensive use of AI, blockchain and data analytics. The Prime Minister said, over the past decade, Government has placed a big focus on infrastructure. He said, Government made this decision thoughtfully, that India's development will happen only by preparing solid assets like Highways, Railways, Ports, Digital Network, Power Systems. The Prime Minister said, these will generate productivity for many decades to come. He said, this is precisely why Public Capital Expenditure is being continuously increased. He highlighted that 11 years ago only two lakh crore rupees were allocated in the budget but in the latest union budget it has crossed 12 lakh crore rupees.

The Prime Minister said, the Budget is often evaluated on different parameters. Sometimes the discussion revolves around stock market movements, and at other times it focuses mainly on income tax proposals. Mr Modi said, the truth is that the national Budget is not a short-term trading document, it is a policy roadmap. He said, therefore, the effectiveness of the Budget should also be assessed on solid and substantive parameters.

Mr Modi said that the webinar shouldn't be limited to only a platform for exchange of ideas, instead it must become brainstorming exercise. He said, when Industry, Academia, Analyst and policy makers think together then implementation of schemes becomes better and it delivers accurate results.

**<><>ANUPAM/ANKIT/SAKLEN/1148**

**JAISHANKAR COUNCIL:** External Affairs Minister S. Jaishankar said that terrorism is among the most egregious violations of human rights, and there can be no justification, especially when innocent lives are targeted. Speaking through a video link to the Human Rights Council in Geneva on Wednesday he said, in a world marred by conflict, polarisation and uncertainty, India seeks to find and expand common ground. The Minister said for the UN and Human Rights Council to fully realise their commitment to human rights, they must advocate zero-tolerance for terrorist acts. India was elected for the seventh time to the Human Rights Council in October with a pledge to be a bridge-builder. It received an

overwhelming mandate with 177 of the 188 votes cast at the General Assembly. Mr Jaishankar said said India's mandate reflects the trust and expectations of the international community, especially of partners in the Global South. He said India approaches this Council with the conviction that human rights are best advanced through dialogue, capacity-building and genuine partnerships.

**PM TRIBUTE - CHANDRASHEKHAR AZAD:** Prime Minister Narendra Modi today paid tribute to freedom fighter Chandrashekhar Azad on his martyrdom day. In a social media post, Mr Modi said that the life of Chandrashekhar Azad teaches that the resolve to stand firm against injustice is true valour. He noted that Chandrashekhar Azad sacrificed everything to free the nation from the shackles of slavery and will always be remembered for his supreme sacrifice. The Prime Minister added that the saga of the freedom fighter's sacrifice for the motherland will continue to inspire every generation of the nation.

**SHAH TRIBUTE - CHANDRASHEKHAR AZAD:** Union Home Minister Amit Shah paid tribute to freedom fighter Chandrashekhar Azad on his death anniversary today. In a social media post, Mr Shah said that Chandrashekhar Azad fought a valiant battle against the British Raj and continued to chant Vande Mataram till his last breath. He noted that from the Kakori Train Action to the formation of the Hindustan Socialist Republican Association, every moment of his life was devoted to the cause of the country’s independence. Recalling Azad’s saga of sacrifice, the Home Minister said that it continues to fill every Indian with the spirit of patriotism and offered his tribute to the revolutionary and invincible warrior.

**SHAH TRIBUTE - NANAJI DESHMUKH:** Union Home Minister Amit Shah paid tribute to Nanaji Deshmukh on his death anniversary today. In a social media post, Mr Shah said that Bharat Ratna Nanaji Deshmukh, who worked through the Rashtriya Swayamsevak Sangh, the Jana Sangh and the Bharatiya Janata Party, dedicated his life to national service and social welfare. He noted that Nanaji Deshmukh made Gramodaya the goal of his life and remained a lifelong guide in promoting education rooted in Indian values.

**COURT KEJRIWAL:** A Delhi court today discharged former Delhi chief minister Arvind Kejriwal and former deputy chief minister Manish Sisodia in an excise policy-related corruption case. The court refused to take cognisance of the CBI chargesheet. Special Judge Jitendra Singh said that the chargesheet had several lacunae not supported by evidence. The court also discharged 21 others in the matter. The CBI has been probing alleged corruption in the formulation and execution of the erstwhile-AAP government's now-scrapped excise-policy.

**RAJASTHAN PRESIDENT PRACHAND:** President Droupadi Murmu today took a sortie in the indigenously developed Light Combat Helicopter 'Prachand' at the Jaisalmer Air Force Station in Rajasthan. The President was briefed by Indian Air Force officials about the helicopter's operational capabilities before the flight. The sortie was conducted by experienced Air Force pilots and showcased the advanced features, agility, and combat readiness of the indigenous platform. The Light Combat Helicopter 'Prachand' is designed for high-altitude operations and has significantly enhanced the combat capabilities of the Indian Air Force. During her visit, President Murmu interacted with senior Air Force officers and appreciated the efforts of scientists, engineers and personnel involved in strengthening India's indigenous defence manufacturing ecosystem. Later this evening, the President will witness the Indian Air Force's Exercise 'Vayu Shakti' at the Pokhran Field Firing Range, where frontline fighter jets, transport aircraft, and helicopters will demonstrate coordinated day-to-night combat operations.

**PAKISTAN-AFGHAN WAR:** Pakistan has declared an open war against Afghanistan after the Taliban administration said that its forces killed and captured several Pakistani soldiers during a cross-border offensive. In a social media post, Pakistan's Defence Minister Khawaja Asif said Pakistan's patience has reached its limit and Now it is open war between Pakistan and Afghanistan. Pakistan carried out airstrikes targeting Afghan cities, including Kabul, Kandahar and Paktia, after a fresh round of clashes between the two sides. Afghan Taliban spokesperson Zabihullah Mujahid confirmed the Pakistani strikes but said there were no casualties. Pakistan's Interior Minister Mohsin Naqvi described the military action as a befitting response, saying Pakistan's armed forces acted after Afghan forces allegedly attacked Pakistani border troops.